రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

## ప్రకాశం



జిల్లా వార్తలు

గురువారం | 9-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 639 పేజీలు: 2 వెల : రూ.7

# మాట ఇచ్చా.. నిలబెట్టుకున్నా!

- జెట్టీ నిర్మాణంతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు
- రామాయపట్నం పోర్టు నిర్వాసితులందరికీ కూటమి ప్రభుత్వంలోనే న్యాయం
- మూడేళ్లలో మరింత పారిశ్రామిక అభివృద్ధి
- కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- మూర్తింపేట వద్ద 28 కోట్లతో జెట్టీ నిర్మాణానికి శంకుస్థాపన



**గుడ్లూరు, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** రామాయపట్నం పోర్టు భూనిర్వాసితులకు సంబంధించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా, గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ మూర్తింపేట గ్రామం వద్ద 4.69 ఎకరాల్లో 28 కోట్ల అంచనాతో ఏర్పాటుకానున్న జెట్టీ నిర్మాణానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, మొదటి ఇటుకను పేర్చి, జెట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణంతో మత్స్యకారుల పడవల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ నిధులతో 328 అడుగుల పొడవు, 16 వెడల్పున జెట్టి నిర్మాణంతో పాటు... నిర్వహణ కోసం కార్యాలయాలు, మత్స్యకారుల సౌకర్యాలకు భవనాలు, చేపల ప్లాట్ ఫారం, ఇంకా అనేక మౌలిక వసతులు ఏర్పాటవుతాయి. జెట్టీ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జెట్టీ నిర్మాణానికి హామీ ఇచ్చామని, శంకుస్థాపనతో మాట నిలబెట్టుకుంటున్నానన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన నష్ట పరిహారం అందించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో పునరావాస కాలనీలో వసతులను మధ్యలో వదిలేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో రెండు గ్రామాల్లో అసంపూర్తి పనులన్నీ పూర్తి చేశామన్నారు. కర్లపాలెం లేఅవుట్ విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ, వారిని కలెక్టర్ వద్ద కూర్చోబెట్టి, మాట్లాడి ఒప్పించి ఆ సమస్యను కూడా పరిష్కరించినట్లు ఇంటూరి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు సంబంధిత మంత్రులు, మారిటైం బోర్డు అధికారులను అనేకసార్లు కలిసి మత్స్యకారులకు న్యాయం చేసామని చెప్పుకొచ్చారు. మత్స్యకారులు కోరిక మేరకు, మరొకసారి వారిని కలిసి, జెట్టి నిర్మాణాన్ని పొడిగించేందుకు కృషి చేస్తానన్నారు. వైసిపి పరిపాలనలో మత్స్యకారులకు సబ్సిడీపై డీజిల్ అందించలేదని, బోట్లు ఇవ్వలేదని, పైగా 117 జీవోతో భూములు లాక్కునేందుకు ప్రయత్నించారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే జీవో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తమిళనాడు స్పీడ్ బోట్ల కారణంగా స్థానిక మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటుందని, తీరప్రాంత ఎమ్మెల్యేలందరూ ఈ నెల 9వ తేదీన సమావేశమై దానిపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టుతో పాటు బిపిసిఎల్, ఇండోసోల్, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నందున... యువతకు శిక్షణ ఇచ్చేందుకు కర్లపాలెం వద్ద త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం కాబోతున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. వైసీపీ నేతలు ఇంకా విధ్వంసం వైపు ప్రయాణిస్తున్నారని, వారి తీరులో మార్పు కనపడడం లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. ఒకవైపు ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతుంటే, మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి పాడటం విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవాలను విడమరిచి చెప్పిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆఫీస్‌పై వైసీపీ రౌడీలు దాడికి ప్రయత్నించడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అనంతరం కర్లపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన ఎమ్మెల్యే... రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, మండల తహసిల్దార్ బాలకిషోర్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, సాలిపేట గ్రామ టిడిపి అధ్యక్షులు వేముల స్వామి, పార్టీ నాయకులు ఆవుల శీను, కర్లపాలెం మాజీ సర్పంచ్ చేపల రమణయ్య, అట్ల కోటయ్య, గొల్లప్రోలు హరిప్రసాద్, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గద్దగుంట శ్రీను, అవనిగడ్డ కృష్ణ, యనమల రామారావు, కొండబాబు, సుధాకర్, పలువురు కాపునేతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- మండలానికి త్వరలో రెగ్యులర్ తహశీల్దార్
- ఉపాధి పనులు వేగవంతం చేయాలి
- జలధార - జల హారతిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ రాజాబాబు





వలేటివారిపాలెం, ఏప్రిల్ 8 (జాతీయ వార్త): రెవిన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. బుధవారం ఆయన వలేటివారిపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో రెవెన్యూ సమస్యలు, గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై సబ్ కలెక్టర్ డి. హిమవంశీతో కలిసి ఆయన సమీక్షించారు. మండలానికి త్వరలోనే రెగ్యులర్ తహసీల్దారును నియమిస్తామని చెప్పారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీదారులకు సహేతుకమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని రామచంద్రాపురం సర్వేనెంబర్ 239 విస్తీర్ణం ఐదు ఎకరాల 31 సెంట్లు, 262/1 విస్తీర్ణం 9 ఎకరాలలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ గ్రామస్తులు అర్జీ ఇవ్వగా విచారించి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపైనా కలెక్టర్ సమీక్షించారు. ఈ ప్రాంతంలో మైనింగ్ చేపట్టనున్న జె.ఎస్.డబ్ల్యు. కంపెనీ కోసం అవసరమైన భూముల లభ్యత, వాటి సర్వే, సేకరణ కోసం స్థానికంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ ఆరా తీశారు. 167 (బి) రోడ్డుకు భూసేకరణ - పరిహారం చెల్లింపుపైనా ఆయన సమీక్షించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మండలంలో ఉపాధి హామీ పనులను ముమ్మరంగా చేపట్టాలని, ఉపాధి కూలీలను పూర్తిస్థాయిలో పనులలో భాగస్వాములను చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మంచినీటి ట్యాంకుల శుద్ధీకరణ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయనబ పునరుద్ఘటించారు. నీటి వనరులకు అవసరమైన మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' జలధార - జల హారతి ' కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక పైనా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా కార్యక్రమాలను మండల స్థాయిలో అధికారులు సమన్వయంతో చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డు రూము, ఇతర సెక్షన్లను వారు పరిశీలించారు. రికార్డుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. తమ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతోనూ వారు మాట్లాడారు. వారి వెంట డిప్యూటీ తహసిల్దార్ మధుబాబు, ఎంపీడీవో, ఏపీవో, ఇతర అధికారులు ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

ప్రకాశం

# జలహారతితో సాగునీటి చెరువులకు మహర్దశ

* గత ప్రభుత్వంలో జలవనరుల శాఖ నిర్వీర్యం
* కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి
* సాగునీటిని వనరులను సంరక్షించుకుందాం
* అప్పుడే...ప్రతి ఎకరాకు నీరు అందించగలం
* అధికారులు, సాగునీటి సంఘాల చైర్మన్లకు ఎమ్మెల్యే ఇంటూరి సూచన
* కొండికందుకూరు చెరువు సందర్శన
* 2.5 కోట్లతో రాళ్లపాడు రిజర్వాయర్, 10 కోట్లతో చెరువులు అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించిన ఎమ్మెల్యే





**కందుకూరు, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** జలధార - జలహారతి - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 45 సాగునీటి సంఘాల చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతు నాయకులు, అధికారులతో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో జలవనరుల శాఖ నిధులు లేక పూర్తిగా నిర్వీర్యమైందని కూటమి ప్రభుత్వంలో సాగునీటి రంగానికి అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతనీ వాన నీరు, ఇతర వనరుల ద్వారా వచ్చే నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించడమే ధ్యేయంగా అధికారులు, సాగునీటి సంఘాల చైర్మన్లు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మండలం కొండికందుకూరు చెరువును రైతులతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సందర్శించారు. అక్కడ పూజలు చేసి, జలహారతి ఇచ్చారు. కొండికందుకూరు చెరువు అభివృద్ధి, ఆయకట్టు, కాలువలు, తూముల గురించి రైతులతో మాట్లాడారు. అలాగే గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజల జీవనాడి అయిన రాళ్లపాడు రిజర్వాయర్ అభివృద్ధికి ఇప్పటికే 2.5 కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. అలాగే పలు చెరువుల రిపేర్లు, అభివృద్ధి పనుల కోసం పది కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రైతుల విషయంలో అధికారులు కూడా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఇరిగేషన్ డిఈ హాజరతయ్య, రాళ్లపాడు ప్రాజెక్ట్ డిఇ లు వెంకటేశ్వర్లు, శేషయ్య, రాళ్లపాడు రిజర్వాయర్ ఆయకట్టు చైర్మన్ ఏలూరు వెంకటేశ్వర్లు, వి ఆర్ కోట సప్లై ఛానల్ చైర్మన్ తల్లపనేని రవీంద్ర, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండలం మాజీ టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు ఈదర నర్సయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, నిమ్మకాయల రామకృష్ణ బోడపాటి అనిల్, నాదెళ్ల వెంకటరమణయ్య, ఏకాంబరం వెంకటరావు, గంగవరపు బ్రహ్మయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ వడ్డెళ్ళ రవిచంద్ర, నియోజకవర్గంలోని చెరువు ఆయకట్టు చైర్మన్లు, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాడుదాం

**ఉలవపాడు, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** ఉలవపాడు మండల కేంద్రంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్మిక వ్యతిరేక ట్రేడ్ బిల్లును ప్రవేశపెడుతున్న చెవిటి బ్రిటీష్ ప్రభుత్వానికి వినిపించేలా పార్లమెంటు సెంట్రల్ అసెంబ్లీలో అమరవీరులు భగత్సింగ్ బట్కేసర్ దత్తులు పొగ బాంబు విసిరి నిరసన చేపట్టి 97 సంవత్సరాలు అయిన సందర్భంగా నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని చేస్తున్న పోరాటాన్ని కొనసాగించడానికి 2026 ఏప్రిల్ 8వ తేదీన ప్రతిజ్ఞ దినంగా పాటించాలని ఐయఫ్ టి యు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం ఉలవపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఐయఫ్ టి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్.మోహన్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్య తి రే కంగా సాగిన త్యాగపూరిత,విరోచిత స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు 1929 ఏప్రిల్ 8వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వాణిజ్యవివాదాలు బిల్లు( ట్రేడ్ డిస్ప్యూటీ బిల్లు) ప్రజా భద్రత బిల్లు (పబ్లిక్ సేఫ్టీ బిల్లు)ల కు వ్యతిరేకంగా కామ్రేడ్ భగత్ సింగ్, బటు కేశ్వర్ దత్ లు కేంద్ర శాసనసభలో పొగ బాంబులు విసిరి కరపత్రాలు పంపిణీ చేసి స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారన్నారు. నేడు ఫాసిస్టు స్వదేశీ పాలకులు కార్మిక వర్గం బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను రద్దుచేస్తూ కార్పొరేట్లకు బానిసలుగా చేస్తున్నారని, కార్మిక వర్గం.. భగత్ సింగ్, బటకేశ్వర్ దత్‌ల త్యాగాల స్ఫూర్తితో కార్మికులను కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐయఫ్ టి యు మండల నాయకులు కామ్రేడ్స్ రవి, సిహెచ్ వేణు, సిహెచ్ హరి, అఖిల భారత రైతుకూలీ సంఘం నాయకులు ఆర్.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్‌పై కొరడా ఝులిపించాలి

**గుడ్లూరు. ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** గంజాయి డ్రగ్స్ వ్యాపార ముఠాలపై ప్రభుత్వం కొరడా ఝులిపించాలని ఐద్వా ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలానే యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దామని, డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు ప్రచార జీపు జాత జరుగుతోంది. అందులో భాగంగా బుధవారం గుడ్లూరు మండలంలోకి జాత ప్రవేశించింది. సందర్భంగా గుడ్లూరు, డివైఎఫ్ఐ, ఐద్వా, సంఘాల ఆధ్వర్యంలో, గుడ్లూరు హైస్కూల్ దగ్గర జాతకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడ్లూరు హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, గంజాయి, డ్రగ్స్ మాఫియా ముఠాలను ఏరిపారేస్తామని చెప్పారని, కానీ ఆచరణలో గంజాయి డ్రగ్స్ ను నిషేధించడంలో, మాఫియా ముఠాలను అరికట్టడంలో ప్రభుత్వ విఫలం చెందిందని ఆమె అన్నారు. ప్రభుత్వ ఉదాసీనత కారణంగా నెల్లూరు నగరంలో డివైఎఫ్ఐ కార్యకర్త పెంచలయ్య హత్య జరిగిందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక పార్లమెంటు సభ్యుడు గంజాయి వ్యాపారంలో మునిగి తేలుతున్నందువల్ల, ఢిల్లీలో ఆంధ్ర రాష్ట్ర పరువు పోయిందని, వీరిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమాత్రం సిద్ధపడటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ ఫోరం కన్వీనర్ సిహెచ్ వినోద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెవి పిచ్చయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, ప్రజానాట్యమండలి కళాకారుని సుజాత, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, సుంకర విజయలక్ష్మి, గుడ్లూరు ఐద్వా కార్యదర్శి, కే లక్ష్మీ ప్రసన్న, మల్లేశ్వరి, నేలటూరి,రవణమ్మ అనూష, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు, దాసరి సీతారాం, గుత్తి మల్లికార్జున, ఆటో యూనియన్ నాయకులు, ఎస్ డి సుభాని, దేవిడ్, మహేష్, సిఐటియు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనుల పరిశీలన



**వలేటివారిపాలెం, ఏప్రిల్8 (జాతీయ వార్త):** మండలంలో వలేటివారిపాలెం, అంకబోపాలపురం గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను ఎంపీడీవో శంకరరావు పరిశీలించారు వేసవి దృష్టిలో పెట్టుకొని ఉదయం 6 గంటల నుండి నిర్ణిత సమయం వరకు ఉపాధి హామీ పనులను చేయించాలని , వారికి మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అన్ని వస్తువులు సమకూర్చాలన్నారు.

## మా జీతాలు మాకివ్వండి

**జరుగుమల్లి, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** జరుగుమల్లి వెలుగు గ్రూప్ మహిళలకు సంబంధించి గ్రూప్ లీడర్లుగా విధులు నిర్వహిస్తున్న (వివోఎ)లు మా జీతాలు మాకివ్వండి అని సంబంధిత ఎపిఎంని నిలదీశారు. వివోఎలు నలుగురు జరుగుమల్లిలోని వెలుగు ఎపిఎం కార్యాలయంలో బైఠాయించారు. గత నవంబర్ నుండి జీతాలు చెల్లించకుండా అడిగితే దాట వేస్తుండడంపై మహిళలు నిలదీశారు. బడ్జెట్ రాగానే చెల్లించాల్సిన జీతాలు ఇస్తామని ఏపీఎం వారికి నచ్చజెప్పారు.

## ఉలవపాడులో గ్యాస్ మాఫియా?

* బ్లాక్ మార్కెట్ బండలు బట్టబయలు
* బుక్ చేసిన గ్యాస్ 30--35 రోజులైనా సరఫరా లేదు
* ప్రభుత్వ ధరలకు విరుద్ధంగా రూ.1010 వరకు వసూళ్లు

**ఉలవపాడు, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** మండలంలో గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది. గృహ వినియోగదారులు గ్యాస్ కోసం నెలలు తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ కొరత లేదని చెబుతుండగా,ఉలవపాడు మండలంలో మాత్రం దానికి విరుద్ధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువగా, సుమారు రూ.1010 వరకు వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. డోర్ డెలివరీ లేకపోయినా, అదనపు చార్జీల పేరుతో మరింత భారం మోపుతున్నారు. పేద ప్రజలు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితిలో, తమ అవసరాల కోసం ఎక్కువ డబ్బు చెల్లించక తప్పని పరిస్థితి ఏర్పడింది. గ్యాస్ సరఫరా ఆలస్యంపై ప్రశ్నించిన వినియోగదారులతో ఏజెంట్లు, డీలర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవడితో చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. కొన్ని చోట్ల వినియోగదారులపై దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచుతోంది. సామాన్యులకు గ్యాస్ దొరకకపోతే, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు మాత్రం సులభంగా అందుతున్నదేంటన్న అనుమానం వ్యక్తమవుతోంది. కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన చోట గృహ వినియోగ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో రూ.2000 వరకు కొనుగోలు చేసి వాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైందే కాకుండా, సామాన్యులకు అందాల్సిన గ్యాస్ను దారి మళ్లించే చర్యగా ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ అక్రమాలపై వెంటనే దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు, అధిక ధరలకు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరిస్తున్నారు.

## మత్తు పదార్థాలకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**ఉలవపాడు, ఏప్రిల్ 8 (జాతీయ వార్త):** విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని, గంజాయి లేని సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, యాంటీ డ్రగ్స్ ఫోరమ్ బాలలసంఘం నాయకులు సిహెచ్ వినోద్ అన్నారు. బుధవారం ఉలవపాడుకు డివైఎఫ్ఐ యాంటీ డ్రగ్స్ జీపు యాత్ర వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజాన్ని వేధిస్తున్న అత్యంత ప్రమాదకర సమస్యల్లో గంజాయి, మాదక ద్రవ్యాల వ్యసనం ప్రధానంగా మారిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువకులను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ మాఫియా తమ వల విసురుతుందని అన్నారు. మహిళలలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటిని అరికట్టేందుకు కలిసి రావాలని తమ పిల్లల్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని వారు అన్నారు. నేటి సమాజంలో డ్రగ్స్ గంజాయిని నిర్మాలించాల్సిన ప్రజాప్రతినిధులే డ్రగ్స్ ని వాడుతూ, పోలీసులకు దొరుకుతున్నారన్నారు. ఉలవపాడులోని వరదాయమ్మ కాలనీలో, వరిగచేను సంఘంలో, జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జీపు యాత్ర బృందం పర్యటించింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి., నాయకులు ఆకాష్. ప్రశాంత్. విజయ్. పిఎన్ఎమ్ జిల్లా నాయకురాలు సుజాత. డివైఎఫ్ఐ నాయకులు నవీన్. మహిళా సంఘం నాయకురాలు ఎన్ పద్మ. ఎస్ కే మల్లిక తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546